# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU


TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-09- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 74 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in









## ఎర్రవల్లి ఫామ్‌హౌసే కేసీఆర్‌కు చర్లపల్లి జైలుతో సమానం

- కేసీఆర్‌ను ఓడిరచడమే ఆయనకు అతిపెద్ద శిక్ష అన్న రేవంత్ రెడ్డి
- విద్వేష రాజకీయాలు తనకు ఇష్టం ఉండదని స్పష్టీకరణ
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతుందన్న సీఎం

2లో



## ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

- ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్
- లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక
- త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి
- బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు
- బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢల్లీబాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

మిగతా 2లో

## నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవు

- రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారు
- రూ. వెయ్యి కోట్లు గంటల్లో పంచేస్తా

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం నాంపల్లిలోని గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు.



పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు.



## కమీషన్ల కోసమే కాళేశ్వరం

- బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టింది
- రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయి
- బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హనుమకొండ(తెలంగాణ ముచ్చట్లు)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

2లో

## కీలక ఆధారాలతో సిట్ విచారణకు బండి సంజయ్.!

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక ఆధారాలను సిట్‌కు సమర్పించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి వాంగ్మూలంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఫోన్ ట్యాపింగ్‌ను బీజేపీ జాతీయస్థాయి అంశంగా పరిగణిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర నిఘా వర్గాల నుండి కేంద్ర మంత్రి కీలక సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం బండి సంజయ్ ఫోన్‌ను అత్యధికంగా ట్యాప్ చేసినట్లు నిఘా వర్గాలు నిర్ధారించాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రతి క్షణం బండి సంజయ్ ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు నిర్ధారణ చేశాయి.

మిగతా 2లో



## కాళేశ్వరం లోపాలు ఎల్అండ్‌టీ నే చక్కదిద్దాలి

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు.

మిగతా 2లో



## నేను పదవుల కోసం పాకులాడలేదు

- పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదన్న ప్రవీణ్ కుమార్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవి ఇస్తానని రేవంత్ చెప్పారని వెల్లడి
- అధికారం లేకపోయినా కేసీఆర్ వెంట నడుస్తానని వ్యాఖ్య
- ఎంపీ కావాలని బీఆర్ఎస్ లో చేరలేదన్న ప్రవీణ్ కుమార్
- సర్వీసులో ఉంటే డీజీపీ హోదా వచ్చేదని వ్యాఖ్య

2లో





## దక్షిణ తెలంగాణలో 4 రోజుల పాటు భారీ వర్షా లు

- ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షపాతం
- ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో కుండపోత వానలు
- మరో 4 రోజుల పాటు భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నాలుగు రోజులు భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. హైదరాబాద్? మహానగరంలో శుక్రవారం తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడనున్నట్లు తెలిపింది. నల్గొండ, యాదాద్రి, నాగర్ కర్నూలు, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో గురువారం జోరు వానలు కురిశాయి.

మిగతా 2లో

## కామెర్లతో యువతి మృతి

- చేతబడి చేశాడనే అనుమానంతో యువకుడిని కొట్టి చంపిన బంధువులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఘటన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మూఢ నమ్మకాలపై ప్రభుత్వం పలు విజ్ఞాన వేదికలు స్వచ్ఛంద సంస్థలు పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇంకా అమానుష ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి.

మిగతా 3లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఎర్రవల్లి ఫామ్‌హౌసే కేసీఆర్‌కు చర్లపల్లి జైలుతో సమానం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారంతో పోల్చారు. కేసీఆర్‌ను జైలుకు పంపుతారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి ఆ విధంగా స్పందించారు. జైలులో ఖైదీలను పోలీసులు ఎలా పర్యవేక్షిస్తారో, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూడా అదే విధంగా పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది. జైలులో ఖైదీలను కలవడానికి సందర్శకులు ఎలా వస్తారో, అప్పుడప్పుడు రాజకీయ నాయకులు కూడా ఆయన్ను కలవడానికి ఫామ్‌హౌస్‌కు వెళ్తుంటారు'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. విద్వేష రాజకీయాలు చేయడం తనకు ఇష్టం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ను ఓడిరచడమే ఆయనకు అతి పెద్ద శిక్ష అని అన్నారు. ''మేము దుప్పటి కప్పుకొని నిద్రపోయినా ప్రజలే మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తారు'' అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జరుగుతుందని రేవంత్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ కాగానే బీఆర్ఎస్ నాయకులు నైతిక విజయం సాధించామని ప్రకటనలు చేయడంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు నైతిక విజయం గురించి మాట్లాడటం.. నైతికతను ఆత్మహత్య చేసుకునేలా చేస్తుందని ఎద్దేవా చేశారు.

# ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి అని విమర్శించారు. ఢల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం, అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

# నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవు


(మొదటి పేజీ తరువాయి)



రూ. 1000 కోట్లు కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఎలా పంచాలో కూడా తెలియదని ఆక్షేపించారు. నేను ఎలాంటి వాడినో కేసీఆర్, హరీష్ రావుని అడిగి తెలుసుకోవాలంటూ ప్రభాకర్ రెడ్డికి సూచించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి.. నీవు మగాడవయితే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డిది నా స్థాయి కాదన్నారు. కొన్ని విషయాల్లో ఎమోషనల్ కావ్వడం నా బలహీనత అని తెలిపారు. ప్రజల సమస్య వింటే వాళ్ళ కంటే ముందు నాకే ఏడుపు వస్తుందన్నారు. నా చుట్టూ పేదలు ఉంటారని.. నా వద్దకు క్యాన్సర్ పేషెంట్లు సైతం వస్తారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దోచుకున్నారని మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కీలక ఆధారాలతో సిట్ విచారణకు బండి సంజయ్.!

(మొదటి పేజీ తరువాయి)



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఆధారాలు సేకరించిన కేంద్ర నిఘా వర్గాలు.. వాటికి సంబంధించి సేకరించిన ఆధారాలను కేంద్ర మంత్రి ముందుంచాయి. ఈ నేపథ్యంలోనే ఆ ఆధారాలతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ ఎదుట హాజరవుతున్నారని తెలుస్తోంది. జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడాన్ని, భార్యభర్తల బెడ్రూం మాటలను ట్యాప్ చేయడాన్ని బీజేపీ అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే హైకోర్టులో బీజేపీ లీగల్ సెల్ కేసు వేసిన సంగతి తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై కేంద్ర నిఘా వర్గాలు ఆధారాలు సేకరించాయి. కాగా, ఇప్పటికే కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట రాధాకిషన్ రావు అంగీకరించడం, నాటి డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు వెల్లడిరచడంతో కేసీఆర్, కే టీ ఆ ర్ ల చుట్టు ఉచ్చు బిగిస్తోంది.

# నేను పదవుల కోసం పాకులాడలేదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు గుప్పించారు. పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదని బాలరాజుకు చురకలంటించారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని చెప్పారు. తనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పదవి ఇస్తానని రేవంత్ రెడ్డి ఓ వేదికపై చెప్పారని... కానీ తాను పదవులకు ఆశ పడలేదని... కేసీఆర్ కు మాట ఇచ్చానని... అధికారం ఉన్నా లేకున్నా కేసీఆర్ వెంటే నడుస్తానని అన్నారు. అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్ నుంచి ఎంపీ టికెట్ కూడా అడగలేదని... ఆ విషయం గువ్వల బాలరాజుకు కూడా తెలుసని చెప్పారు. తనకు కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ప్రవీణ్ కుమార్ కు ఇచ్చారని బాలరాజు పలు ఇంటర్వ్యూల్లో చెప్పారని... ఎంపీ కావాలని తాను బీఆర్ఎస్ లోకి రాలేదని చెప్పారు. ఏడు సంవత్సరాల ఐపీఎస్ సర్వీస్ ఉండగానే తాను ఉద్యోగాన్ని వదిలేశానని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో తన మిత్రులు డీజీపీలుగా ఉన్నారని... సర్వీసులో ఉంటే తనకు కూడా డీజీపీ హోదా వచ్చేదని చెప్పారు. డీజీపీ అయితే తనకే లాభమని... కానీ, బలహీన వర్గాల ప్రజల కోసం తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)



జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడిరచారు.

# దక్షిణ తెలంగాణలో 4 రోజుల పాటు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కుండపోత వాన కురవగా, ములుగు జిల్లాలో ఓ వంతెన కుప్పకూలింది. సూర్యాపేటలో పంట పొలాల్లో నీరు నిల్వగా, కుమురం భీం ఆసిఫాబాద్‌లో పిడుగుపాటుకు 7 ఆవులు మృతి చెందాయి. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని ఆగమాగం చేసింది. వరంగల్ జిల్లాలో రాత్రి భారీ వర్షం కురిసింది. హనుమకొండ, వరంగల్, కాజీపేటల్లో ఉరుములు మెరుపులతో కూడిన వాన కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ద్విచక్ర వాహనదారులు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిరది. జిల్లాలోని నర్సంపేట, పాకాలలోనూ భారీ వాన పడిరది. మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు, కురవి మండలాల్లో భారీ వర్షం కురవగా గంగారం, కొత్తగూడ, గూడూరు, కేసముద్రం మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. గత 4 రోజులుగా ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు వాన ఉపశమనం కలిగించింది. ములుగు జిల్లాలోని మల్లంపల్లి సమీపంలోని 163వ జాతీయ రహదారిపై ఎస్సారెస్పీ కెనాల్?పై ఉన్న పురాతన వంతెన కుంగింది. వాహనాలు వెళుతున్న క్రమంలో వంతెన క్రమక్రమంగా తెగుతున్నట్లు గమనించిన అధికారులు, రాత్రి నుంచి వాహనాలు వెళ్లడానికి అనుమతిని నిరాకరించారు. వంతెన ఇరువైపులా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాహదారులకు మరో మార్గాన్ని ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఒక్కసారిగా భారీ వర్షం పడడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నేతాజీ రోడ్, సిగ్నల్ గడ్డ, ఏరియా వెంకటరమణ థియేటర్ ఏరియాలో భారీగా వర్షం కురవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం నమోదైంది. విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నడిగూడెం, మోతే, చిలుకూరు, మునగాల, కోదాడ, అనంతగిరి మండలాల్లో పంట పొలాల్లో నీళ్లు నిలిచాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని లక్ష్మీపూర్ అటవీ ప్రాంతంలోకి మేతకు వెళ్లిన 7 ఆవులపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. తమకు జీవనాధారమైన ఆవులను కోల్పోయమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.




# కాళేశ్వరం లోపాలు ఎల్‌అండ్‌టీ నే చక్కదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)



ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది. ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్‌అండ్‌టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్‌లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్‌అండ్‌టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్‌అండ్‌టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్‌లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది.

కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయిల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు (బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమాణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్‌డ్‌గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్‌లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీపోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం%ా% ఇవన్నీ ప్రొటోకాల్‌ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయపడిరది. ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్‌గా రిపోర్ట్ ఇచ్చారు. ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్‌కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్‌లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్‌ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

## పత్రికారంగంలో కొత్త అధ్యాయం...

# ఏఐ జర్నలిజం

- ఎంతటి వార్త ఐనా 1 నిమిషంలో రాయొచ్చు
- అబ్బురపరుస్తున్న ఏఐ "చాట్‌జిపిటి" జర్నలిజం




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాధనాలు భాష, సృజనాత్మకత, సమాచార రంగాల్లో వేగంగా అడుగులు వేస్తున్న వేళ, తెలుగు పత్రికారంగం కూడా కొత్త మలుపు తిరుగుతోంది. చాట్‌జిపిటి వంటి ఏఐ మోడళ్లను వినియోగించి, వార్తల రూపకల్పనలో, సంపాదకీయ భాషా మెరుగులో వినూత్న ప్రయోగాలు జరుగుతున్నాయి.
తెలుగులో స్థానిక పత్రికా రీతిలో, పూర్తి భాషా ప్రమాణాలు పాటిస్తూ, ఇంగ్లీష్ పదజాలం లేకుండా వార్తలను తీర్చిదిద్దడం ఒక సవాలుగా భావించిన వేళ, ఆ దిశగా ముందడుగు వేసినవారిలో సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక సంపాదకులు రాజేష్ బొల్లేపాక పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది. తెలంగాణలో ఆయన స్థాపించిన తెలంగాణ ముచ్చట్లు పత్రికలో,ఏఐ సహకారంతో స్థానిక స్థాయి వార్తలను నిష్పాక్షిక శైలిలో రాయడం, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను సమగ్రంగా అందించడం మొదలుపెట్టారు.
వార్తలు కేవలం సమాచార పరిమితిలో కాకుండా, స్థానిక వాసన, భాషా మాధుర్యం, పాఠక హృదయానికి చేరే శైలిని కలిగించడంలో రాజేష్ చేసిన ప్రయోగాలు, తెలుగులో ఏఐ జర్నలిజం ఆరంభ దశలోనే మైలురాయిగా నిలిచాయి. స్థానిక రిపోర్టర్ల రా ఇన్పుట్ నుంచి ప్రారంభించి,ఏఐ ద్వారా వాటిని సమగ్రంగా, వ్యాకరణపరంగా, శైలీ పరంగా మెరుగుపరచడం.ఈ విధానం ఇప్పుడు అనేక చిన్న పత్రికలకు ప్రేరణగా మారుతోంది.
చరిత్రలో, తెలుగు పత్రికారంగం ఎప్పుడో ముద్రణ యంత్రాల ఆవిర్భావంతో ఒక పెద్ద మార్పు చూసింది. నేటి డిజిటల్ యుగంలో, చాట్‌జిపిటి వంటి ఏఐ సాధనాలు పత్రికా రంగానికి మరో విప్లవాత్మక మలుపు ఇస్తున్నాయి. ఆ మార్పులో ముందంజలో నిలిచిన రాజేష్‌కు, తెలుగు జర్నలిజం పుటల్లో ప్రత్యేక స్థానం ఖాయం అవుతోంది.

**"ఏఐ సహాయంతో,ఎంతటి వార్తనైనా ఒక్క నిమిషంలో రాయండి"**

తెలుగు పత్రికారంగంలో ఏఐ వినియోగం కొత్త దశలోకి అడుగుపెడుతుండగా, దీన్ని జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ మీడియా అకాడమీ సహకారం అందిస్తే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక సంపాదకులు రాజేష్ బొల్లేపాక తెలిపారు. స్థానిక రిపోర్టర్ల అందించే ప్రాథమిక సమాచారాన్ని ఏఐ సహకారంతో కేవలం ఒక నిమిషంలో సమగ్రంగా, భాషా



ప్రమాణాలు పాటిస్తూ, పాఠక మనసును తాకేలా వార్తగా మలచవచ్చని చెప్పారు. భవిష్యత్తులో పత్రికారంగం వేగం, నాణ్యత, భాషా వైభవం,ఆల్ ఇన్ వన్ గా ఏఐ కీలక భూమిక పోషిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే



ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.

## కామెర్లతో యువతి మృతి

**(మొదటి పేజీ తరువాయి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం లో భూసరాయి గ్రామంలో గంగి అనే విద్యార్థిని పదవ తరగతి చదువుతున్నది. ఆమె కామెర్లతో బాధ పడుతూ చికిత్స పొందుతోంది.. రోజులు గడుస్తున్న కామెర్లు ముదిరిపోతున్నాయి తప్ప తగ్గటం లేదు. చికిత్స పొందుతూ రెండు రోజులు క్రితం మృతి చెందింది.. రాజు చేతబడి చేశాడు కనుకే ఆ యువతి ఎంత ఖర్చు పెట్టినా బతకలేదని కొందరు అనుమానించారు. చేతబడి చేశాడనే అనుమానంతో బాలికకు సంబంధించిన ఏడుగురు బంధువులు కలిసి రాజును చితకబాదారు. తీవ్రంగా గాయపరిచారు. దెబ్బలు బాగా తగలడంతో రాజు చనిపోయాడు. మృతదేహాన్ని బుసురాయి గుట్టలలో పడవేశారు. పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అక్కడి నుంచి మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోర్ట్ మార్టం కోసం ఇల్లందుకు తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆ యువతి అంతక్రియలు చేసిన ప్రదేశంలోనే రాజుని హతమార్చడంతో గ్రామస్తులతో కలసి పోలీసులు గుట్టల్లో, అడవుల్లో ఆరు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి.. మృతదేహాన్ని డోలికి కట్టి తీసుకువచ్చారు.

## దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో అవకాశం కల్పించాలి

- బిసి రిజర్వేషన్ కు మా మద్దతు సంపూర్ణం
- దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :**



దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో అవకాశం కల్పించాలని, దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. శుక్రవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ అభయహస్తం కింద 12 లక్షలు ఇవ్వాలని, 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే నెలలో హైదరాబాద్ లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని ఈ సభలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి దళిత జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. దళిత జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.బీసీ రిజర్వేషన్ కు దళిత జర్నలిస్టుల ఫోరం సంపూర్ణ మద్దతు బీసీల 42 శాతం రిజర్వేషన్ న్యాయమైనదని, ఈ పార్లమెంటు సమావేశంలో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో చర్చ జరపాలని బీసీల న్యాయమైన కోరికను వెంటనే అమలు పరచాలని, బీసీలు వారు అడుగుతున్న రిజర్వేషన్లు న్యాయబద్ధమైనవని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ తీర్మానం చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో తీర్మానం చేసి వారికి రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు.వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రం కూడా బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్, సీనియర్ జర్నలిస్టులు అనిల్ కుమార్, ఈశ్వర్, మురళి, దళిత నాయకులు కిరణ్, లక్ష్మణ్, దాస్ తదితరులు పాల్గొన్నారు.





## తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం..

**మండల టాస్కోఫోర్స్ మీటింగ్ ..**
**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ మండల పరిషత్ కార్యాలయము నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల టాస్కోర్స్ మీటింగ్ జరిగినది ఈ సమావేశము నందు ఆగస్టు 11వ తేదీ నాడు అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు ,జూనియర్ కళాశాలలో మరియు అంగనవాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణ మాత్రలు అయినా ఆల్బెండజోల్ మాత్రలను వేయటం జరుగుతుంది వైద్యాధికారి డాక్టర్ కే ప్రత్యూష తెలియజేశారు.
ఆరోజు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి , చేతులు శుభ్రం చేసుకోవడం గురించి వివరించి మధ్యాహ్నం భోజనం అయిన తర్వాత ఈ మాత్రలను వేయడం జరుగుతుందని తెలియజేశారు.
నులిపురుగులు మాత్రలు వేసుకోవడం వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని, దానివల్ల విద్యార్థులు చదువులో ముందుంటారని చురుకుదనం ఉంటుందని, అదేవిధంగా వారిలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలియజేసినారు. ఆగస్టు 11వ తేదీ నాడు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొని ఈ నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీ కే సురేష్ కుమార్ ,ఎంపీడీవో సురేష్ బాబు , హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్న కుమారి, విద్యా శాఖ శివ పాల్గొన్నారు.

## డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధారా శ్రీనివాసరావు కి ఘనంగా సన్మానం..




**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఈరోజు ఎంజెఎఫ్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు వివాహ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చే చేయించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, అధ్యక్షులు మాట్లాడుతూ దారా శ్రీనివాసరావు ఇలాంటి వివాహ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి ఎం జె ఎఫ్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, ఎం జె ఎఫ్ యాచవరపు వెంకటరెడ్డి, చిట్టెం నరసింహారావు, తోట మురళి, పసుపులేటి నరసింహారావు, కేతేపల్లి భాస్కరరావు శ్రీను వాసరావు కి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




## నిరుపేద వృద్ధ మహిళకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం...

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు మాజీ ట్రెజరర్ శీలం వెంకట్ రెడ్డి , లక్ష్మీ ఆ కట్టు మనవాళ్లు తలపరెడ్డి ప్రతీక్ రెడ్డి, హర్షిత్ రామ్ రెడ్డి. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపురం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధ మహిళ తమ్మిశెట్టి ఆగ్నేషమ్మ కు రూ 3000 విలువ గల నిత్యవసర సరుకులు రూ 2000 రూపాయలు క్యాష్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, మరియు జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు పిల్లల పుట్టిన రోజులకి ,మనవల్ల పుట్టినరోజుకి నిరుపేద వృద్ధులకు ఆర్థిక సహాయం కానీ నిత్యవసర సరుకులు కానీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వెంకట్ రెడ్డి మనవళ్ళిద్దరికీ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, సభ్యులు పొట్టేటి అంకిరెడ్డి పిల్లలకు జన్మ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## బాధితునికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- పాల్గొన్న సాయి చరణ్ రెడ్డి, ఎం.రవి నాయక్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపుర్ మండలం అలమాయి పల్లి గ్రామం, అలమాయి పల్లి కు చెందిన మొల్గరా రవి కి మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1,50,000/ విలువగల ఎల్ ఓ సి నీ, బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ ఎల్ ఓ సి మంజూరు చేయాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున 1లక్షా 50వేల రూపాయల విలువగల ఎల్ ఓ సి నీ, మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. తమ వైద్య సేవ కోసం ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి, దిశా కమిటీ నెంబర్ మూడవత్ రవి నాయక్ , నర్సిములు, హరీశ్, చెన్నయ్య బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జర్నలిస్ట్ శాంతకుమార్ నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే రాక

- ఆగారం ప్రకాష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన, జర్నలిస్ట్ శాంత కుమార్ ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రేపు ఉదయం 11 గంటలకు, వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి హాజరు కానున్నారు, కావున ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని, పద్మశాలీల ఆధ్వర్యంలో రేపు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలకు వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే 11:30 గంటలకు, స్వామివారి పూజా కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

ఇట్టి కార్యక్రమాన్ని..వారి ఆహ్వానాన్ని మేరకు వస్తున్న, వనపర్తి శాసనసభ్యులు తూడి మేగారెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా.. ఘనపూర్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు, కార్యకర్తలు

ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఇట్టి కార్యక్రమానికి, మండల మరియు గ్రామాలకు సంబంధించిన మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరు కాగలరని ఖిల్లా ఘనపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆగారం ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి..

- వైరా విద్యుత్ శాఖ అధికారి సుందర్ కుమార్..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైరా విద్యుత్ శాఖ అధికారి సుందర్కుమార్ సూచించారు.

విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారము వైరా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారి సుందర్ విద్యుత్ షాక్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గృహములలో వస్త్రములు ఎండ పెట్టుకునే, ఇతర అవసరముల నిమిత్తమై కట్టుకునే దండెములు ఇనుప తీగతో కట్టటం వలన గృహములోని విద్యుత్ వైరింగ్ తీగలు, ఫాన్లు లేక నీటి మోటర్లు షార్ట్ అయినప్పుడు వాటినుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండ వేస్తున్న ఇనుపతీగ ద్వారా షాక్ తగిలి ఎంతోమంది మృత్యువాత పడటం జరుగుతున్నది.

ఇట్టి సంఘటనలను నివారించుటకు వినియోగదారులకు, ప్రజలకు అవగాన కల్పించి ఇనుపతీగ దండెము స్థానంలో ప్లాస్టిక్ లేక నైలాన్ వైరును దండెము గా కట్టుట వలన ప్రయోజనములపై అవగాహన చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ శ్రీనివాసరావు, కృష్ణయ్య, భద్రం, ప్రజలు పాల్గొన్నారు.




# మేము మీకు రక్ష... మీరు మాకు రక్ష!

- విశ్వశాంతి లో రక్షాబంధన్ వేడుకలు.



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. "మేము మీకు రక్ష... మీరు మాకు రక్ష " మనందరం ఈ సమాజానికి రక్ష అంటూ, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టారు. సోదర, సోదరీమణుల ఆత్మీయత, అభిమానం, ఆదరణ, ప్రేమానురాగాలకు చిహ్నంగా ప్రతి సంవత్సరం శ్రావణమాసం( ఆగస్ట్)లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో భాగం అయిందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. రాఖీ కట్టిన వారికి ధైర్యంగా, అండగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సుప్రీంకోర్టు తీర్పు కడియం శ్రీహరికి చెంపపెట్టులాంటిది

- ఆయనకు నిజాయితీ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో పోటీకి రావాలని సవాలు
- కడియం శ్రీహరి ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేకపోవడం సిగ్గుచేటు
- ఊరు,ఊరికి కేసీఆర్ సంక్షేమ పథకాలు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య
- కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిచిందని వ్యాఖ్య
- మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలంలోని కేశవనగర్, క్యాతంపల్లి, జానకీపురం, తాటికాయల, రాయిగూడెం, కాషగుడెం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "ఊరూరికి బీఆర్ఎస్ సంక్షేమాలు - ఇంటింటికీ కేసీఆర్ పథకాలు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిచిందని, రహదారులు, తాగునీటి సదుపాయం, విద్యుత్, పింఛన్లు, రైతు బంధు, రైతు భీమా, వైద్య సేవలు వంటి పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. అయితే, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతు బంధు సమయానికి అందకపోవడం, రైతు రుణమాఫీ పూర్తి కాకపోవడం, రైతు భీమా నిలిపివేయడం, కేసీఆర్ కిట్ రద్దు చేయడం వంటి నిర్ణయాలు రైతు వ్యతిరేక చర్యలని విమర్శించారు. కేవలం పేర్లు మార్చి కమిషన్ల కోసం కాలం గడుపుతున్నారని ఆరోపించారు.

సుప్రీంకోర్టు తీర్పు కడియం శ్రీహరికి పెద్ద చెంపపెట్టులాంటిదని, ఆయనకు నిజాయితీ ఉంటే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో పోటీకి రావాలని సవాలు విసిరారు. కడియం శ్రీహరి ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకో లేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ఎప్పుడూ మోసపూరిత హామీలతోనే ప్రజలను మభ్యపెడుతుందని, గడచిన రెండు సంవత్సరాల్లో ఒక్క అభివృద్ధి పని చేయలేదని, ఇలాంటి పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, తన కుర్చీ కాపాడుకోవడానికే పరుగులు పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణ రైతు గర్వంగా ఉండేవాడని, ఆ రోజులు మళ్లీ రావాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలని, అందరూ ఒక్కటిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాజయ్యకు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్,కర్ర సోమిరెడ్డి,లాల్ మహ్మద్,లక్క శ్రీనివాస్, అనంతపురం కమలేష్,ననుబాల చంద్రమౌళి,వల్లాల నర్సయ్య,ఎర్ర అశోక్,పెసరు సంపత్,ఎర్ర వెంకటస్వామి,పట్ల మీస రాజయ్య,పెసరు సదానందం, చెరుకు బాబు,కుమార్, అంకుష్,డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సోదర బంధం యొక్క పవిత్ర ఉత్సవం...రాఖీ పౌర్ణమి

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాఖీ పౌర్ణమి, లేదా రక్షా బంధన్, భారతీయ సంస్కృతిలో సోదర, సోదరీ బంధాన్ని గౌరవించే ఒక పవిత్ర పండుగ. ఈ పండుగ శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారు, ఈ సంవత్సరం అది ఆగస్టు 8, 2025 నాటికి వస్తుంది. ఈ రోజు సోదరీమణులు తమ సోదరుల మణికట్టుపై రాఖీ అనే పవిత్ర దారాన్ని కట్టి, వారి దీర్ఘాయుష్షు, సంతోషం కోసం ప్రార్థిస్తారు. బదులుగా, సోదరులు తమ సోదరీమణులను రక్షించేందుకు, ఆదరించేందుకు ప్రతిజ్ఞ చేస్తారు. ఈ పండుగ సోదర బంధం యొక్క లోతైన అర్థాన్ని, ప్రేమను, బాధ్యతను ప్రతిబింబిస్తుంది.



**చరిత్ర మరియు పురాణ ఆధారాలు**

రక్షా బంధన్ యొక్క మూలాలు పురాణాలు మరియు చరిత్రలో లోతుగా ఉన్నాయి. పురాణాల ప్రకారం, ద్రౌపది శ్రీకృష్ణుని మణికట్టుపై తన చీర ఒక భాగాన్ని చించి కట్టినప్పుడు, కృష్ణుడు ఆమెను సోదరిగా భావించి, జీవితాంతం ఆమెను రక్షించే బాధ్యత తీసుకున్నాడు. ఇది రాఖీ సంప్రదాయానికి ఒక పురాణ ఆధారం.చారిత్రకంగా, మహారాణి కర్ణావతి హుమాయూన్‌కు రాఖీ పంపి, తన రాజ్యాన్ని రక్షించమని కోరిన కథ ప్రసిద్ధం. ఈ సంఘటన రాఖీ యొక్క రక్షణ భావనను మరింత బలపరిచింది. ఈ కథలు రాఖీ యొక్క సాంస్కృతిక, భావోద్వేగ మహత్వాన్ని హైలైట్ చేస్తాయి.



**ఆచారాలు,సంప్రదాయాలు**

రాఖీ పౌర్ణమి రోజు, ఉదయం సోదరీమణులు స్నానం చేసి, ఒక చిన్న పూజా థాలీని సిద్ధం చేస్తారు. ఈ థాలీలో రాఖీ దారం, కుంకుమ, అక్షతలు, దీపం, స్వీట్స్ ఉంటాయి. సోదరి తన సోదరుని నుదుటిపై తిలకం దిద్ది, మణికట్టుపై రాఖీ కడుతుంది. ఈ సమయంలో ఆమె సోదరుని ఆయురారోగ్యాల కోసం ప్రార్థిస్తుంది. సోదరుడు తన సోదరికి బహుమతులు ఇస్తాడు, ఆమెను ఎల్లప్పుడూ రక్షించేందుకు వాగ్దానం చేస్తాడు. ఈ ఆచారం కుటుంబ సభ్యుల మధ్య ప్రేమను, ఐక్యతను మరింత బలపరుస్తుంది.



**ఆధునిక కాలంలో రాఖీ**

ఈ రోజుల్లో రాఖీ పండుగ ఒక కుటుంబ ఉత్సవంగా మాత్రమే కాకుండా, సామాజిక ఐక్యతను ప్రోత్సహించే పండుగగా కూడా మారింది. రాఖీ డిజైన్‌లు కూడా ఆధునిక రీతిలో మారాయి - సాంప్రదాయ దారాల నుండి డిజైనర్ రాఖీలు, బంగారు, వెండి రాఖీల వరకు అనేక రకాలు మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా దూరంగా ఉన్న సోదరులకు రాఖీలు పంపే సంప్రదాయం కూడా పెరిగింది. సోషల్ మీడియా ద్వారా రాఖీ శుభాకాంక్షలు, ఫోటోలు పంచుకోవడం ఈ పండుగకు కొత్త రంగును జోడించింది.

**సామాజిక సందేశం**

రాఖీ పౌర్ణమి కేవలం సోదర బంధానికి సంబంధించిన పండుగ మాత్రమే కాదు, ఇది సమాజంలో పరస్పర గౌరవం, రక్షణ, ప్రేమ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ రోజు, సోదరీమణులు కేవలం తమ సోదరులకు మాత్రమే కాకుండా, సమాజంలోని ఇతర వ్యక్తులకు కూడా రాఖీ కట్టి, సౌభ్రాతృత్వ భావనను వ్యాప్తి చేస్తున్నారు. సైనికులకు, సమాజ సేవకులకు రాఖీ కట్టే సంప్రదాయం కూడా ఈ పండుగ యొక్క విస్తృత అర్థాన్ని చాటిచెబుతోంది.

రాఖీ పౌర్ణమి అనేది కేవలం ఒక ఆచారం కాదు, ఇది ప్రేమ, విశ్వాసం, బాధ్యతల సమ్మేళనం. ఈ పండుగ కుటుంబ సభ్యులను ఒకచోట చేర్చడమే కాకుండా, సమాజంలో సానుకూల విలువలను పెంపొందిస్తుంది. ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా, మనమందరం మన సోదర బంధాలను గౌరవిద్దాం, ప్రేమను పంచుకుందాం, సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేద్దాం.

**రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!**

**సీనియర్ జర్నలిస్ట్**
**బొల్లెపాక రాజేష్**
**9493669669**






# రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక

**జిల్లా ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు**
**-- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం రేపు రాఖి పండగ సందర్భంగా.. శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థినీలు రాఖీలు కట్టి, స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వారికి ధన్యవాదాలు తెలిపి, జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం... అని దేశ వ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి సరస్వతీ శిశు మందిర్ విద్యార్థినీలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.




# 12 ఆగస్టు నుంచి 21 వరకు వరంగల్ గ్రేటర్‌లో తీజ్ ఉత్సవాలు

- తీజ్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి
- మాజీ ఎంపీ సీతారాం నాయక్

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:



గ్రేటర్ వరంగల్‌లో తీజ్ పండుగ వేడుకలను ఆగస్టు 12 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు మాజీ ఎంపీ అజ్మీర్ సీతారాం నాయక్ తెలిపారు. గురువారం హనుమకొండలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ జెడిఎ జాటోతు ధర్మనాయక్, నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి తీజ్ ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ, తీజ్ పండుగకు సంబంధించిన కార్యక్రమాలు ఆగస్టు 12న గోధుమలు నానబెట్టడంతో ప్రారంభమై, 13న గోధుమలను బుట్టలో విత్తడం, 14న బోరడి తీజ్, 15 నుండి 18 వరకు రోజువారీ సాంప్రదాయ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 19న ఢమోలీ తీజ్, 20న గణ్ గోర్ తీజ్, 21న కడావ్, సేవాలాల్ మహారాజ్ భోగ్, మేరమ యాడిన బోకడేరో పూజతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు.
తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి, రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ గోర్ బంజారా సమాజం సంస్కృతి, సంప్రదాయ వేడుకలను గిరిజన భవన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, ఈ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రముఖులను ఆహ్వానిస్తామని చెప్పారు. 12 నుండి 21 వరకు ప్రతి రోజు జరిగే కార్యక్రమాల్లో గ్రేటర్ వరంగల్‌లోని గోర్ బంజారా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్ లోక్ నాయక్, గుగులోతు రాజు నాయక్, మాలోతు నాను నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, కేలోతు బిక్షపతి, భూఖ్య రాజు నాయక్, డాక్టర్ మాలోతు చందు నాయక్, బోడ నరసింహ నాయక్, ధరావత్ కిషన్ నాయక్, డుంగ్రోత్ కిషోర్, భూక్య భద్ర, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీల సమస్యలపై కార్పొరేటర్ గీత ప్రవీణ్ సుడిగాలి పర్యటన

చిల్కానగర్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్‌లోని పలు బస్తీల సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు.
డివిజన్‌లోని న్యూ రామ్‌నగర్ కాలనీ, యాదగిరి రేషన్ షాప్ వీధిలో రూ.10 లక్షల వ్యయంతో జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. అనంతరం శివాలయం వీధి, బొడ్రాయి ప్రాంతం, పెద్ద మస్జీద్ పరిసరాలు, మైసమ్మ ఆలయం, తెలంగాణ తల్లి విగ్రహం వెనుక, ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద, నాగదేవత ఆలయం ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లు, సీసీ రోడ్లు, సీవరేజ్ లైన్‌ల పరిస్థితిని సమీక్షించారు.
బాగా దెబ్బతిన్న పైప్‌లైన్‌లు, రోడ్ల పునరుద్ధరణకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు సమకూర్చి పరిశీలించిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, రామ్ రెడ్డి, ఎండి షఫీ, ఎండి గౌస్, సకినాల చందు, ఎండి హామీద్, ఫరీద్, సూరజ్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# కత్తి పోటులో గాయపడిన సుదర్శన్‌కి దయాకర్ రెడ్డి పరామర్శ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



సాయిగణేష్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకుడు మెడికంటి రాజవర్ధన్ రెడ్డి అలియాస్ అర్జున్ రెడ్డి మద్యం మత్తులో గురువారం రాత్రి ఆ కాలనీ సెక్రటరీ మెరుగు భాస్కర్‌తో అకారణంగా వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఆ గొడవను ఆపాలని ప్రయత్నించిన సుదర్శన్‌పై రాజవర్ధన్ రెడ్డి కత్తితో పొట్టపై, వీపుపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సుదర్శన్‌కు తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన సుదర్శన్‌ను శుక్రవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్

మీర్పేట్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని సూచించారు. మ్యాన్హోల్స్ చుట్టూ కాంక్రీటు బలంగా వేసి, భారీ వాహనాలు వెళ్లినా పాడవకుండా ఉండేలా చూడాలని, రోడ్డు నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.
కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఏఈ లింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, అమరేంద్రబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

2నాచారం, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ స్నేహపురి కాలనీలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు.
ఎన్నాళ్లుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారమవుతున్నందుకు కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయ్యాక సిమెంట్ రోడ్డు వేయాలని వారు కోరగా, కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో డా. కెజెఎన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటస్వామి, భూమయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






# ముంపు నివారణ చర్యలు చేపట్టిన హైడ్రా సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:

గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, చిన్మయి మార్గ్ తదితర ప్రాంతాల్లో వరదనీరు పొంగిపొర్లి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాకాలంలో ముంపు సమస్యను తగ్గించేందుకు జిహెచ్ఎంసి హైడ్రా అధికారులు, బీఆర్ఎస్ నాయకులు చర్యలు చేపట్టారు.
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఏర్పడిన సమస్యపై మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ నేతృత్వంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని నీటి పారుదల పనులు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో హైడ్రా సిబ్బందితో పాటు స్థానిక నాయకులు, చిన్మయి మార్గ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుదేవ్‌కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మానం

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:





రాష్ట్ర స్థాయి 1000 మీటర్ల మిడ్ రిలే పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన గంగారపు ప్రభుదేవ్‌ను పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మానించారు.ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఎంఆర్పీఎస్ ఉద్యమకారుడు గంగారపు శ్రీనివాస్, ప్రశాంత దంపతుల కుమారుడు ప్రభుదేవ్, 10వ తరగతి సెయింట్ గాబ్రీయెల్ స్కూల్, ఫాతిమానగర్ విద్యార్థి. ఆగస్టు 4న హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన సౌత్‌జోన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 16 విభాగం 1000 మీటర్ల రిలే పోటీలలో రక్షణ, సందీప్, రోహిత్‌తో కలిసి ప్రభుదేవ్ మొదటి స్థానం దక్కించుకున్నాడు. ఈ విజయాన్ని గుర్తించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, ఆగస్టు 7న చింతగట్టులో జరిగిన సభలో ప్రభుదేవ్‌కు శాలువా కప్పి సన్మానించారు. రాబోయే జాతీయ స్థాయి పరుగు పందెలలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం

మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:

మేడ్చల్ నియోజకవర్గంలోని పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరవాతపూర్‌లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానంతో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో పీరజాదిగూడ మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆమోదించిన చెక్కులను మల్కాజ్గిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా అందించారు. వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా చెక్కులను స్వీకరించారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, సత్తయ్య, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, నవాబ్, మహేష్, మారుతి ప్రసాద్, దినేష్, రాజశేఖర్ రెడ్డి, జనార్ధన్, సతీష్, ఉష శ్రీ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ 23వ వార్షికోత్సవం

ఏ ఎస్ రావు నగర్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం లో డా. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధి జమ్మిగడ్డలోని శ్రీ శివసాయి నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ 23వ వార్షికోత్సవం ముత్యాలమ్మ ఆలయ కమిటీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మిగడ్డ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయనికి చుట్టు ప్రక్కన 16 కాలనీలో ప్రజలు ఇక్కడికి ఎప్పుడు వస్తుంటారు అమ్మవారి దర్శించుకుంటారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుడిలో పూజలు నిర్వహించేవారు కుందనపల్లి బాలమణి నరసింహ దంపతు, ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గురు స్వామి, కాలనీ అధ్యక్షులు జానకి రాములు, ప్రధాన కార్యదర్శి, ప్రసాద్, డి.నరసింహ, కాలనీవాసులు మిలట్రీ సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, మహేష్, నవీన్, మొగులయ్య, రామచందర్, రాజు, శ్రీనివాస్, జోగారావు, సుబ్బారావు, కందుల లక్ష్మీనారాయణ, బేతల బాలరాజు, పెద్దాపురం కుమారస్వామి, షేర్ మన్నెమ్మ, అతిధి రాజు, బాలానర్సింహా, పంతులు నరసింహ, గడ్డం శ్రీనివాస్, మాట్లగిర, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రాంబాబు, పాపరావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## జాతీయ జెండాలతో భారత రాజ్యాంగ పరిరక్షణ దినం

**ఏఎస్ రావు నగర్, తెలంగాణ ముచ్చట్లు:**

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు, స్వాతంత్రోత్సవ వేడుకల సందర్భంగా 'క్విట్ ఇండియా' పిలుపు జ్ఞాపకార్థం ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాలను చేతబూని భారత రాజ్యాంగ పరిరక్షణ దినాన్ని పాటించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్విట్ ఇండియా పిలుపు భారత స్వాతంత్రోద్యమంలో కీలక ఘట్టమని, నాడు బ్రిటన్ సామ్రాజ్యవాదం అయితే నేడు అమెరికా ఆధిపత్యం అదే విధంగా కొనసాగుతోందని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

పాత్రికేయుడు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ, 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ నాయకత్వంలో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం, రెండో ప్రపంచ యుద్ధం అనంతర రాజకీయ పరిస్థితులు, విప్లవోద్యమాల ప్రభావంతో బ్రిటన్ భారత స్వాతంత్రం ఇవ్వడానికి-- చెప్పారు. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం దేశానికి గణతంత్ర స్వరూపాన్ని ఇచ్చిందని, కానీ నేటి పాలకులు మత ప్రాతిపదికపై దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు, స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి ప్రసంగించారు. అనంతరం శివన్నారాయణ, జయరాజు రాజ్యాంగ పీఠికను అందరితో ప్రతిజ్ఞగా చేయించారు. పాల్గొన్నవారు "సామ్రాజ్యవాదం నశించాలి", "భారత రాజ్యాంగం రక్షించాలి" అంటూ నినాదాలు చేశారు.

లకార్యక్రమంలో కే. బాలు, కే. స్వప్న, శారద, ఎం. భాస్కర్‌రావు, బొమ్మగాని రుక్కయ్య, బొమ్మగాని ఋషి, కృష్ణమాచార్యులు, శివన్నారాయణ, జయరాజు, గుమ్మడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## చక్రిపురం కాలనీలో రూ.30 లక్షలతో నూతన డ్రైనేజీ పనులు ప్రారంభం

**చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలో పలు వీధుల్లో గత 15 ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ పైపులు పాడైపోవడంతో తరచూ సమస్యలు ఎదురవుతున్నాయి. టిఆర్ఎస్ రామ్ రెడ్డి, బాబు గంగపుత్ర, లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర ఆలయం, చెన్నయ్య, సాయి గౌడ్ వీధులు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి.

ఈ సమస్యను మాజీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ వాటర్ వర్క్స్ అధికారులు మరియు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే స్పందించి రూ.30 లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు ఆమోదం పొందారు. కాలనీ తరపున ఆయనకు నివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గడాల పాండు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, టిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, మొగిలి రాఘవరెడ్డి, కే. బుచ్చిరెడ్డి, డి.ఎం. కొండారెడ్డి, డి. రామ్ రెడ్డి, పి. మైపాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బ్రహ్మం, మాన్సింగ్, గట్టు వెంకటేష్ గుప్తా, తన్నీరు వెంకటేష్, రంజిత్ రెడ్డి, రవీందర్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెరినిటీ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**



మేడ్చల్ నియోజకవర్గం నాగారం పురపాలక పరిధిలోని సెరినిటీ పాఠశాలలో రక్షాబంధన్ పండుగను చిన్నారులు ఆనందంగా జరుపుకున్నారు. సోదర-సోదరీమణులు ఒకరి కోసం మరొకరు అండగా ఉంటామని భరోసా వ్యక్తం చేస్తూ, రాఖీలు కట్టుకుని పండుగ వాతావరణాన్ని మరింత చల్లబరిచారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా నాగారం, రాంపల్లి సెరినిటీ పాఠశాల విద్యార్థులు "నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష" అనే ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ, సోదరి కట్టిన రాఖీకి ప్రతిగా సోదరుడు ఎల్లప్పుడూ రక్షగా ఉండాలని రక్షాబంధనం గుర్తుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం చేతిలో ఎలక్షన్ కమిషన్ కీలుబొమ్మగా మారింది

- **సిపిఎం జిల్లా కమిటీ నిరసన**

**చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**




చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని పెద్ద చర్లపల్లి బస్టాండ్ వద్ద సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీహార్ ఓటర్ల జాబితా అవకతవకలపై నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ, ఎలక్షన్ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సంస్థ అయినా, అది కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. ప్రత్యేక సమగ్ర సర్వే పేరుతో బీహార్‌లో 67 లక్షల ఓట్లను తొలగించారని, అవన్నీ ఎన్డీఏ వ్యతిరేక ఓట్లు అని భావించి తొలగించారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఆర్జెడీ అనేక స్థానాల్లో తక్కువ ఓట్ల తేడాతో ఓడిందని, ఈసారి గెలుపు అవకాశాలు ఉన్నందునే బీజేపీఎలక్షన్ కమిషన్ కుమ్మక్కై ఇలాంటి చర్యలు చేపట్టిందని అన్నారు.

సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని, తొలగించిన ఓట్ల వివరాలు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్‌ను ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి అవకతవకలు జరిగాయని, రాహుల్ గాంధీ వాటిని లెక్కలతో సమర్పించారని తెలిపారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఓటు హక్కు కోసం ఆధార్ లేదా ఓటర్ ఐడి చెల్లదని, బర్త్ సర్టిఫికెట్ లేదా పాస్‌పోర్ట్ చూపించాలని ఎలక్షన్ కమిషన్ చెప్పడం కూలీలు, చిన్నతరహా కార్మికులకు పెద్ద ఇబ్బంది కలిగిస్తుందని విమర్శించారు. ఈ విధానాలను ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఖండిస్తూ రాబోయే రోజుల్లో పోరాటాలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, జిల్లా నాయకులు జగ్గరాజు, రాఘవరావు, బివి సత్యనారాయణ, ఎం. శ్రీనివాసరావు, గండూరి ఫుడ్స్ కార్మికులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా, ప్రణాళిక బద్ధంగా గడపాలి

- **పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు రమాదేవి రమాకాంత్**
- **రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం బోధించబడి రమాదేవి రమాకాంత్ ఉద్యోగ విరమణ సందర్భంగా.. సన్మాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జి.చిన్నారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రమాదేవి రమాకాంత్ దంపతులు వనపర్తిలో చాలా సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, ఉద్యోగ విరమణ ఈ నెలలో పొందుతున్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పనైనది. విద్యార్థులకు జీవితాలను బాగు చేసే గొప్ప అవకాశం ఇది కలదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడిలో చదివి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత ఏకరూప దృస్తులు, ఉపకార వేతనములు పాఠశాల మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మరియు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉండడం చేత పలు రకాల అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో ఉండే, ప్రభుత్వ బడులకు అందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏజీ ఆఫీస్ హైదరాబాదు నుండి మంజూరై వచ్చిన పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టిజిఓ అధ్యక్షులు: సూగూరు వరప్రసాదరావు గారిని పెన్షన్ పత్రాన్ని మంజూరు చేయించి, అందజేయుటకు కృషి చేసినందుకు అభినందించడం జరిగింది. పదవి విరమణ పొందిన అనంతరం, ప్రజాసేవ అంకితం కావాలని, తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు, ప్రభుత్వానికి సూచించాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. జి.చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి ప్రభాకర్, బాలికల ఉన్నత పాఠశాల గోపాల్ పేట ప్రధానోపాధ్యాయురాలు విజయ, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దేవా రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు రమాదేవి రమాకాంత్ బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయడం జరిగింది.



## ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్

- **మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డికి రాఖీలు కట్టిన మహిళలు**

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**



మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి నివాసంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మహిళలు రాఖీలు కట్టి శ్రావణమాసం వరలక్ష్మీదేవి ఆశీర్వాదాలు కలగాలని ఆకాంక్షించారు. శనివారం పండుగ రోజున మున్సిపల్ సిబ్బంది సోదరీమణులు, బిజెపి ప్రజాప్రతినిధులు, కాలనీ మహిళలు రాఖీ కట్టి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, సోదరి కట్టిన రక్షాబంధనం సోదరుడు సోదరిని ఎల్లప్పుడూ రక్షిస్తానని గుర్తు చేసే బంధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, రాజశేఖర్, బి. సురేందర్ రెడ్డి, ఉప్పులోని కృష్ణ చారి, శ్రీకాంత్ గౌడ్, బాల్ రెడ్డి, జలీల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:**

మౌలాలి డివిజన్ శంకరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీవాసుల ప్రతినిధులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అమినుద్దీన్ నేతృత్వంలో కాలనీవాసులు త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు, డ్రైనేజీ పైపులైన్ మార్పు, నాలా సమస్య పరిష్కారం, చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.


వారి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడం తన కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమినుద్దీన్, సత్యనారాయణ, జోగు శ్రీను, నవాబ్, దినేష్, ఉష, కాలనీవాసులు శ్రీకాంత్, రామన్, కిషోర్ కుమార్, నాగరాజు, లక్ష్మీనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు పండగ చేసుకోవాల్సిందే..

### రాఖీ స్పెషల్ ఆఫర్ ఏమిటంటే?




మహిళలకు ఎంతో ఇష్టమైన పండగల్లో రాఖీ పండగ ఒకటి. చూస్తుండగానే రక్షబంధన్ వచ్చేసింది. నేడు భారత దేశం అంతటా ప్రతి ఒక్కరూ రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకుంటారు. పట్నంలో ఉన్న వారు, అత్తవారింటి వద్ద ఉన్న మహిళలు అందరూ తమ పుట్టింటికి చేరుకొని, సోదరులకు ప్రేమగా రాఖీ కట్టి, ఆశీస్సులు అంద చేస్తారు. అయితే ఈ రాఖీ పండగ సందర్భంగా, పలు రాష్ట్రాలు మహిళలకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించాయి. కాగా, అది ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రక్షాబంధన్ సందర్భంగా చాలా రాష్ట్రాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించాయి. అందులో కొన్ని రాష్ట్రాలు ఒక్క రోజు మాత్రమే ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కలిపిస్తే, మరికొన్ని రాష్ట్రాలు మాత్రం మూడు రోజులు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించాయి. కాగా, ఏ రాష్ట్రాలు మహిళలకు ఫ్రీ బస్సు ఫెసిలిటీని అందించాయో ఇప్పుడు చూద్దాం.

ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యానాథ్ రాష్ట్ర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తు, ఆగస్టు 8 ఉదయం ఆరుగంటల నుంచి ఆగస్టు 10 రాత్రి మరకు మహిళలకు యూపీఎస్ ఆర్టీసీ , సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రకటించారు. అలాగే పండగ రద్దీని నివారించడానికి పల్లెల్లో, పట్టణాల్లో అదనపు బస్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇలా యూపీ మహిళలకు రాఖీ పండగ సందర్భంగా మూడు రోజుల పాటు ఫ్రీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

హర్యానా ప్రజలకు హర్యానా ప్రభుత్వం తీపికబురును అందించింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా సీఎం నయాబ్ సింగ్ సైనీ ఒక్క రోజు మహిళలకు , పిల్లలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. ఆగస్టు 9 రాత్రి వరకు 15 ఏళ్లలోపు పిల్లలకు మహిళలకు, ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నట్లు అక్కడి గవర్నమెంట్ పేర్కొంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మహిళలకు గుడ్ న్యూస్ అందించారు. రాష్ట్రంలోని మహిళలకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆగస్టు 9, 10 వ తేదీల్లో రాష్ట్రంలోని మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రక్షా బంధన్ తర్వాత రోజు కూడా ఈ ఆఫర్ అందుబాటులోకి రానున్నదంట. ఈ ఫెసిలిటీ రాజస్థాన్ సరిహద్దుల వరకే వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఒక్కరోజు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని అందించడమే కాకుండా, లాడ్లీ బెహ్నా యోజన లబ్ధి దారులకు రక్షాబంధన్ బోనస్‌తో పాటు అదనం రూ, 250ని ఇచ్చింది. ఇక ఉత్తరాఖండ్ ప్రభుత్వం, ఛండీ గఢ్ ప్రభుత్వం తమ రాష్ట్రంలోని ప్రజలకు రాఖీ పండగ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
శనివారం-09- ఆగస్టు 2025






# కేంద్రానికి కౌంటర్.. కొత్త విద్యా విధానం తెచ్చిన తమిళనాడు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం సరికొత్త భాషా విధానాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శుక్రవారం తమ రాష్ట్ర ప్రజల కోసం సొంతంగా రాష్ట్ర విద్యా విధానాన్ని (ఎస్ఈపీ)ని ఆవిష్కరించారు. చెన్నైలోని అన్నా సెంటెనరీ లైబ్రరీ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. మాతృభాష తమిళంతో పాటు ఇంగ్లీష్, కృత్రిమ మేధ(ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్), సైన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా ఈ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని తమిళనాడు రూపొందించింది. కేంద్రం విధానమైన త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేసే జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కొంతకాలంగా కేంద్రం, తమిళనాడుల మధ్య వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తోంది.

మరోవైపు, నీట్ లాంటి ప్రవేశ పరీక్షలను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఫలితంగా కొత్త విద్యా విధానంలో ప్రవేశపరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. 11, 12వ తరగతుల మార్కుల ఆధారంగా ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యూజీ ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. కాగా, ఈ కొత్త విద్యావిధానం రూపకల్పనకు రిటైర్డ్ జస్టిస్ మురుగేశన్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని తమిళనాడు ప్రభుత్వం 2022లో ఏర్పాటు చేసింది. ఈ కమిటీ త్రిభాషా సూత్రాన్ని తిరస్కరించింది. 3, 5, 8 తరగతుల్లో పబ్లిక్ పరీక్షల ప్రతిపాదనను కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. విద్యను ఉమ్మడి జాబితా నుండి రాష్ట్ర జాబితాకు బదిలీ చేయాలని కూడా మురుగేశన్ కమిటీ సిఫారసు చేసింది. కాగా జాతీయ విద్యావిధానం అమలు చేయని కారణంగా సమగ్ర శిక్ష పథకం కింద కేంద్రం రూ. 2,152 కోట్లను నిలిపివేసిందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. దీనిపై స్పందించిన మంత్రి ఉదయనిధి స్టాలిన్ ..కేంద్రం వెయ్యి కోట్లు ఇచ్చినా, తమిళనాడు ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయదని తేల్చి చెప్పేశారు.

# చెమటోడ్చి పెంచిన పార్టీని ముక్కలు చేయడం భావ్యమా..

**తనయుడిపై రాందాస్ ఆగ్రహం**



**చెన్నై:** పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) అనే వటవృక్షాన్ని తన చెమటతో పెంచి పోషించానని, ప్రస్తుతం తన తనయుడే ఆ వృక్షాన్ని గొడ్డలతో నరికి ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని పీఎంకే వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్ ఆవేదన వ్యక్తం చేశారు. దిండివనం తైలాపురం గార్డెన్‌లో గురువారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్బుమణి తన నివాసానికి వచ్చినప్పుడల్లా తల్లిని మాత్రమే పరామర్శించి వెళ్తున్నాడన్నారు. పార్టీలోని 34 విభాగాలకు చెందిన ప్రతినిధులను డబ్బుతో తన వెంట తిప్పుకుంటున్న అన్బుమణి వల్లే పార్టీలో సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. ఈ కారణంగానే యేళ్ల తరబడి తనను 'అయ్యా...!' అని వినమ్రంగా సంబోధించినవారంతా ప్రస్తుతం అందరూ తనను 'రాందాస్' అని పేరుపెట్టి పిలిచే స్థాయికి తెచ్చిన ఘనత అన్బుమణికే దక్కిందన్నారు. కుట్రలు కుతంత్రాలు పన్నుతూ పార్టీని హస్తగతం చేసుకోవాలని అన్బుమణి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారని,

మే నెలలోనే పార్టీ అధ్యక్ష పదవి ఖాళీ అయిన విషయం కూడా ఆయనకు తెలియదని రాందాస్ అన్నారు. చెమటోడ్చి పెంచిన పీఎంకే అనే వృక్షంలోని ఓ కొమ్మ నరికి, ఆ కొమ్మకు గొడ్డలి బిగించుకుని వృక్షాన్ని సమూలంగా ముక్కలు చేసేందుకు అన్బుమణి ప్రయత్నిస్తున్నాడంటూ రాందాస్ ఆరోపించారు. తైలాపురం గార్డెన్ పీఎంకే ప్రధాన కార్యాలయమని,

ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశానని, ప్రస్తుతం తాను చేస్తున్న న్యాయపోరాటంలో గెలిచి పార్టీపై పూర్తి ఆధిపత్యం సంపాదిస్తానని రాందాస్ ధీమా వ్యక్తం చేశారు. అన్బుమణి మాయమాటలకు మోసపోయి ఆయన వెంట తిరుగుతున్నవారంతా తన దగ్గరకు తిరిగిరావాలని, వారిని తల్లిలా తాను ఆదరించడానికి సిద్ధంగా ఉన్నానని రాందాస్ స్పష్టం చేశారు.

# జ్యువెలరీ షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లి..

**నగలు చోరీకి దొంగలు యత్నం**



**చెన్నై:** ఇద్దరు దొంగలు జ్యువెలరీ షాపులో చోరీకి ప్రయత్నించారు. ఒక వ్యక్తి షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లాడు. నగలు లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే యజమాని, మహిళా సిబ్బంది చాకచక్యంగా ఆ వ్యక్తిని పట్టుకున్నారు. (%Rశీపప వతీం ఎష్త్రతీశీష Aషఅస Aా జీవషవశ్రీశ్రీ వతీ ూఠటట%) ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తమిళనాడులోని సేలం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అతూర్‌లోని కడయాధి ప్రాంతంలో ఏవీఎస్ జ్యువెలర్స్ షాపును వైతీశ్వరన్ నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి 8.45 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు కస్టమర్లుగా నటిస్తూ ఆ షాపులోకి ప్రవేశించారు. కాగా, వైతీశ్వరన్, ఆయన భార్య సెల్వ లక్ష్మి, మహిళా ఉద్యోగి వసంతి వారికి నగలు చూపించారు. ఇంతలో ఒక వ్యక్తి అకస్మాత్తుగా వారిపై యాసిడ్ పోశాడు. బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో వైతీశ్వరన్, ఆయన భార్య, మహిళా ఉద్యోగి ప్రతిఘటించారు. ఒక వ్యక్తిని పట్టుకున్నారు.

మరోవైపు మరో వ్యక్తి గన్ ఎక్కుపెట్టి బెదిరిస్తూ ఆ షాపు నుంచి బయటకు పారిపోయాడు. అయితే స్థానికులు అతడ్ని వెంబడిరచారు. సుమారు కిలోమీటరు దూరం వరకు అతడి వెనుక పరుగెత్తారు. చివరకు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. అతడి చేతిలో ఉన్న రివాల్వర్‌ను లాక్కున్నారు. కాగా, ఈ సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ ఇద్దరు దొంగలను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఆ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలో నరేంద్రమోదీకి చెబుతా


**◆ ఇజ్రాయెల్ ప్రధాని**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఎలా వ్యవహరించాలనే అంశంపై తాను భారత ప్రధాని నరేంద్ర మోదీ కి కొన్ని సలహాలు ఇస్తానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ ఇద్దరూ తనకు అత్యంత సన్నిహితులని, కాబట్టి తాను వారికి సాయపడగలనని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారత జర్నలిస్టుల బృందంతో నెతన్యాహు మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ నాకు మంచి స్నేహితులు. ట్రంప్‌తో డీల్ చేసే విషయంలో మోదీకి కొన్ని సలహాలు ఇవ్వాలనుకుంటున్నాను. అయితే ఆ విషయాలను నేను బహిరంగంగా కాకుండా పర్సనల్‌గా చెబుతా' అని నెతన్యాహు అన్నారు. త్వరలోనే తాను భారత్‌లో పర్యటించాలని ఆశిస్తున్నట్లు నెతన్యాహు తన మనసులోని మాటను బయటికి చెప్పారు. భారత ఉత్పత్తులపై అమెరికా అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో నెతన్యాహు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అంతేగాక రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేయకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నెతన్యాహు స్పందిస్తూ.. అమెరికాభారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని, సుంకాల సమస్యను ఇరుదేశాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు.

భారత్‌అమెరికా మధ్య సమస్య పరిష్కారమైతే అది ఇజ్రాయెల్‌కు కూడా మేలు చేస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి సహకారం అందిస్తామని నెతన్యాహు హామీ ఇచ్చారు. నిఘా సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఇదిలావుంటే గురువారం ఇజ్రాయెల్‌లోని భారత రాయబారి జేపీ సింగ్‌తో నెతన్యాహు సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చించినట్లు సమాచారం.

# ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించింది.. 9 కోట్లు కోల్పోయిన వృద్ధుడు



**ముంబై:** ముంబైలో సైబర్ క్రైం ఘటన జరిగింది. 80 ఏళ్ల వృద్ధుడిని ఓ మహిళ దారుణంగా మోసం చేసింది. రెండున్నర ఏళ్లలో అతను 9 కోట్లు కోల్పోయాడు. ఆ సమయంలో 734 సార్లు ఆన్‌లైన్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ప్రేమ, నమ్మకంతో నటిస్తూ ఆ మహిళ మోసం చేసినట్లు తెలుస్తోంది. ఒకే ఒక్క మహిళ.. నాలుగురి పేర్లతో ఆ వృద్ధుడిని ట్రాప్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.


2023 ఏప్రిల్‌లో షార్వీ అనే మహిళలకు ఫేస్‌బుక్‌లో ఆ వృద్ధుడు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. కానీ ఆ రిక్వెస్ట్‌ను ఆ మహిళ తిరస్కరించింది. కొన్ని రోజుల తర్వాత షార్వీ అకౌంట్ నుంచి ఆ వృద్ధుడికి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. ఇక ఆ ఇద్దరూ ఫోన్ నెంబర్ల ద్వారా చాటింగ్ చేసుకున్నారు. ఫేస్‌బుక్ నుంచి వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టారు. భర్తకు దూరంగా ఉంటున్నట్లు షార్వీ ఆ వృద్ధుడికి చెప్పింది. నెమ్మదిగా అతన్ని డబ్బులు అడిగింది. పిల్లలు ఆరోగ్యంగా లేరని చెబుతూ అతనికి టోకరా వేసింది. కొన్ని రోజుల తర్వాత కవిత అనే మహిళ కూడా ఆ వృద్ధుడితో వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టింది. షార్వీకి స్నేహితురాలిని అని చెప్పుకున్నదామె. ఫ్రెండ్ కావాలనుకుంటున్నట్లు పేర్కొన్నది. ఆ తర్వాత అసభ్యకరమైన మెసేజ్‌లను పంపించింది. ఆమె కూడా డబ్బులు అడగడం ప్రారంభించింది. ఆ ఏడాది డిసెంబర్‌లోనే దినాజ్ పేరుతో మరో మహిళ ఆ వృద్ధుడితో చాటింగ్ చేసింది. షార్వీ సోదరిని అని చెప్పుకున్నది. షార్వీ చనిపోయిందని, ఆస్పత్రి బిల్లు కట్టాలని ఆ వృద్ధుడిని డబ్బులు అడిగింది. షార్వీతో సంభాషించిన వాట్సాప్ చాటింగ్ స్క్రీన్‌షాట్లను పంపి దినాజ్ బెదిరింపులకు పాల్పడిరది. ఆ వృద్ధుడి నుంచి డబ్బులు వసూల్ చేసింది.

డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆ వ్యక్తి అడిగినప్పుడు, సూసైడ్ చేసుకోనున్నట్లు దినాజ్ బెదిరించింది. అయితే ఆ సమయంలోనే జాస్మిన్ అనే మరో మహిళ కూడా ఆ వృద్ధుడితో చాటింగ్ మొదలుపెట్టింది. దినాజ్ స్నేహితురాలిని అని ఆమె చెప్పింది. హెల్ప్ చేయాలని కోరగా ఆ వృద్ధుడు ఆమెకు డబ్బులు పంపాడు. ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2025 వరకు ఆ వృద్ధుడు.. సుమారు 8.7 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశాడు. 734 సార్లు లావాదేవీలు నిర్వహించాడు. అతని దగ్గర ఉన్న మొత్తం డబ్బును పోగొట్టుకున్నాడు. ఆ తర్వాత ఆ వృద్ధుడు తన కోడలి దగ్గర 2 లక్షలు తీసుకుని మహిళకు చెల్లించాడు. మళ్లీ కొడుకు దగ్గర 5 లక్షలు తీసుకుని ఆ మహిళకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అనుమానంతో తండ్రి గురించి కొడుకు ఆరా తీశాడు. అయితే సైబర్ ఫ్రాడ్ జరిగినట్లు తెలుసుకున్న వృద్ధుడు షాక్‌లోకి వెళ్లాడు. ప్రస్తుతం అతనికి చికిత్స చేయిస్తున్నారు. ఆ వృద్ధుడు మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. జూలై 22వ తేదీన ఈ కేసులో సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారిస్తున్న పోలీసులు..కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకే మహిళ నాలుగు రకాల పేర్లతో చాటింగ్ చేస్తూ ఆ వృద్ధుడిని మోసం చేసినట్లు గుర్తించామ్నారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఉజ్వల యోజన కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. దాని కోసం రూ.12,060కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పింది. అసోం, త్రిపుర రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీకి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రూ.7,250 కోట్ల చొప్పున ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. సాంకేతిక విద్య కోసం రూ.4,200 కోట్లు ప్రకటించినట్లు కేంద్రం వెల్లడిరచింది. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల అప్‌గ్రేడ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటిచింది. దేశీయ %ూాG%లో నష్టాలకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు పరిహారం చెల్లించేందుకు రూ.30,000 కోట్లు కేటాయించినట్లు వివరించింది. మరక్కనం పుదుచ్చేరి 4లైన్ హైవే కోసం రూ. 2,157 కోట్లు కేటాయింపు జరిగినట్లు మోదీ సర్కార్ చెప్పుకొచ్చింది. అనంతరం అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. అమెరికా సుంకాలకు భారత్ దీటైన కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ ప్రకటించింది. ఇప్పటికే అమెరికా క్షిపణుల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ తెలిపింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అమెరికా పర్యటన కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇటీవల భారత్‌పై 50 శాతం టారిఫ్ విధిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.




# ఆదాయపు పన్ను బిల్లు 2025 ఉపసంహరణ..

**ఆగస్ట్ 11న కొత్త వెర్షన్ బిల్లు ప్రవేశం**

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఫిబ్రవరిలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించింది. సెలెక్ట్ కమిటీ సిఫార్సులతో ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు కొత్త వెర్షన్‌ను సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఫిబ్రవరి 13న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే 4,500 పేజీలకు పైగా ఉన్న ఈ బిల్లుపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 285 సూచనలు చేశాయి. దీంతో సెలక్ట్ కమిటీకి ఈ బిల్లును పంపారు. కాగా, ఈ కమిటీ జూలై 21న పార్లమెంటుకు తన నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెనక్కి తీసుకున్నది.

మరోవైపు సెలెక్ట్ కమిటీ చేసిన సిఫార్సులతో ఆదాయపు పన్ను బిల్లు 2025 కొత్త వెర్షన్‌ను సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు బీజేపీ ఎంపీ, సెలక్ట్ కమిటీ అధ్యక్షుడు బైజయంత్ జే పాండా తెలిపారు. కొత్త చట్టాన్ని ఆమోదించిన తర్వాత దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని సులభతరం చేస్తుందని, చట్టపరమైన గందరగోళాన్ని తగ్గిస్తుందని చెప్పారు. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, ఎంఎస్ఎంఈలకు సంబంధించిన అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి కొత్త ఆదాయ పన్ను బిల్లు సహాయపడుతుందని వెల్లడిరచారు.

# ఉత్తరకాశీలో 650 మందిని కాపాడాం

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కుండపోత వానలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో గల్లంతైన వారి కోసం స్నైఫర్ శునకాలు, డ్రోన్లతో సహాయక బృందాల ముమ్మర గాలింపు శుక్రవారం నాలుగో రోజూ కొనసాగింది. ఈ ప్రకృతి విలయానికి ధరాలీ గ్రామం సగానికి సగం సమాధి కావడం తెల్సిందే.

ఈ గ్రామంలోని పలు చోట్ల 50 నుంచి 60 అడుగుల మేర బురద, రాళ్లు పేరుకుపోయాయి. ఇప్పటి వరకు వేర్వేరు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 650 మందిని సహాయక బృందాలు కాపాడాయని సీఎం ధామి శుక్రవారం తెలిపారు. దెబ్బతిన్న సమాచార సంబంధాలను చాలా వరకు పునరుద్ధరించారన్నారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ మెరుగైందన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## జన్ ధన్ అకౌంట్ హోల్డర్‌లకు రీ-కేవైసీ..!

**లాస్ట్ డేట్ ఎప్పుడంటే..?**

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన బ్యాంక్ అకౌంట్లు ఉన్న వారికి అలర్ట్. ఈ అకౌంట్‌ల లబ్ధిదారులు మరోసారి తమ కేవైసీ వివరాలను తమ బ్యాంకులకు సమర్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించింది. ఈ ప్రక్రియకు సెప్టెంబర్ 30 చివరి తేదీగా పేర్కొంది. పీఎమ్‌జేడీవై పథకాన్ని 2014 ఆగస్టులో ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశ ప్రజలందరినీ ఆర్థిక ప్రగతిలో భాగం చేసేందుకు, మారుమూల ప్రాంతాలకు కూడా బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. బ్యాంక్ అకౌంట్స్ లేని వారికి ఈ పథకంలో భాగంగా వివిధ బ్యాంకుల్లో జన్ ధన్ ఖాతాలు ప్రారంభించారు. ఆర్థిక స్వావలంబన సాధించడంలో తొలి అడుగుగా బ్యాంక్ ఖాతాలను ప్రభుత్వం అందించింది. ఇక పథకం నిబంధనల ప్రకారం, ఈ ఖాతాల లబ్ధిదారులు 10 ఏళ్ల తరువాత తమ కేవైసీ వివరాలను మళ్లీ అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. దీంతో, 201415 మధ్య కాలంలో పీఎమ్‌జేడీవై బ్యాంక్ అకౌంట్స్ అందుబాటులోకి వచ్చిన వారందరూ మరోసారి తమ వివరాలను తమ బ్యాంకులకు సమర్పించాలి. ఇక ఆర్బీఐ మార్గదర్శకాల నేపథ్యంలో రీకేవైసీ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులు రంగంలోకి దిగాయి. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశాయి. జులై 1 మొదలు సెప్టెంబర్ 30 వరకూ ఈ క్యాంపులు అందుబాటులో ఉంటాయి. జన్ ధన్ ఖాతా లబ్ధిదారులు ఈ కేంద్రాలను సందర్శించి తమ రీకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. రీకేవైసీతో పాటు ఈ క్యాంపుల్లో లబ్ధిదారులు మైక్రోఇన్సూరెన్స్, పెన్షన్ పథకాలు, జన్ ధన్ ఖాతాల సమస్యలకు పరిష్కారాలు కూడా పొందొచ్చు. రీకేవైసీలో భాగంగా లబ్ధిదారులు మరో మారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్ వంటి వ్యక్తిగత వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఫోన్ నెంబర్ మారినా అధికారులకు కొత్త నెంబర్ తెలియజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయొచ్చు. ఇందుకోసం లబ్ధిదారులు తమ బ్యాంకుకు చెందిన నెట్‌బ్యాంకింగ్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇక ప్రభుత్వ లెక్కల ప్రకారం, ప్రస్తుతం 55.9 కోట్ల జన్ ధన్ బ్యాంక్ అకౌంట్‌లు ఉన్నాయి.

## పాన్ కార్డు ఇనాక్టివ్ అయ్యిందా..?

**ఇలా చేస్తే సమస్యకు పరిష్కారం**





భారత్‌లో ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డు తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నా, ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయాలన్నా పాన్ తప్పనిసరి అన్న విషయం అందరికీ తెలిసిందే. పాన్ కార్డు ఆధారంగానే బ్యాంకులు లబ్ధిదారుల రుణ చరిత్రను తెలుసుకుంటాయి. దీని ఆధారంగా రుణం మంజూరు చేయాలా వద్దా అనే విషయాన్ని నిర్ధారించుకుంటాయి. ఈ నేపథ్యంలో పాన్ కార్డు ఇనాక్టివ్ అయితే చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, పాన్ కార్డు ఇనాక్టివేషన్ సమస్యకు పరిష్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు.

పాన్ కార్డు ఎప్పుడు ఇనాక్టివ్ అవుతుందంటే.. : ఆధార్ కార్డుతో పాన్ కార్డు అనుసంధానం కాని పక్షంలో ఐటీ శాఖ కార్డును డీయాక్టివేట్ చేస్తుంది. డీయాక్టివేట్ అయిన పాన్ కార్డుతో ఎలాంటి లావాదేవీలు జరపడం కుదరదు. ఇక ఒక వ్యక్తికి ఒకటికంటే ఎక్కువ కార్డులు ఉన్నా చిక్కుల్లో పడ్డట్టే. అలాంటి అదనపు కార్డులను ఐటీ శాఖ డీయాక్టివేట్ చేస్తుంది. పాన్ కార్డు ఫేక్ అని నిర్ధారణ అయిన పక్షంలో డీయాక్టివేషన్ జరుగుతుంది. పాన్ కార్డు ఇనాక్టివ్ అయ్యిందీ లేనిదీ ఐటీ శాఖ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. వెబ్‌సైట్ సైట్‌లోని వెరిఫై పాన్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆ తరువాత పాన్ నంబర్, కార్డుదారుడి పేరు, పుట్టిన తేదీ, రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేసి కంటిన్యూ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి కన్ఫర్మ్ ఆప్షన్‌పై క్లిక్ చేస్తే పాన్ కార్డు యాక్టివ్‌గా ఉందా ఇనాక్టివ్‌గా ఉందా తెలిసిపోతుంది. కార్డు ఇనాక్టివ్‌గా ఉంటే ఆ మేరకు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది.

కార్డును యాక్టివేట్ చేసుకోవాలంటే.. బీ కార్డు యాక్టివేషన్ కోసం సంబంధిత ఐటీ శాఖ రీజినల్ ఆఫీసులోని అసెసింగ్ ఆఫీసర్‌కు అధికారికంగా లేఖ రాయాలి. ఐటీ శాఖ పేరిట ఇండెమ్నిటీ బాండ్‌ను జత చేయాలి. కార్డుతో చివరి మూడేళ్లుగా దాఖలు చేసిన ఐటీ రిటర్న్‌ల వివరాలను దాఖలు చేయాలి. ఆధార్ కార్డు, వోటర్ ఐడీ, బ్యాంక్ స్టేట్‌మెంట్ తదితర వివరాలను కాపీలనూ జత చేయాలి. ఆ తరువాత దరఖాస్తు పరిశీలన పూర్తయ్యేందుకు కనీసం 15 రోజులు పట్టే అవకాశం ఉంది. వెరిఫికేషన్ పూర్తయ్యాక కార్డు యాక్టివేట్ అవుతుంది.

## రిలయన్స్ రిటైల్ 33 వేల కోట్ల పెట్టుబడి




రిలయన్స్ రిటైల్ గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.33,696 కోట్ల పెట్టుబడులు పెట్టింది. రిటైల్ రంగాన్ని మరింత విస్తరించడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి అంతక్రితం ఏడాది పెట్టిన పెట్టుబడులతో పోలిస్తే 37 శాతం పెరిగినట్టు తన వార్షికపు నివేదికలో వెల్లడిరచింది. దీంతో రిటైల్ అవుట్‌లెట్ల సంఖ్య 20 వేలకు చేరువైంది. రూ.3.30 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న దేశీయ రిటైల్ రంగంలో రిలయన్స్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నట్టు ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ చెప్పారు. మరోవైపు, రిలయన్స్ టెలికాం వెంచర్ జియో దూకుడు పెంచింది. 6జీ సేవలు అందించడానికి అవసరమైన టెక్నాలజీపై దృష్టిసారించింది.

# ట్రంప్ టారిఫ్‌లు దేశ వృద్ధికి విఘాతం..!

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దూరం
- మెషినరీ, మెకానికల్, రత్నాలు-ఆభరణాల రంగాలకు దెబ్బ
- ఈసారి జీడీపీ 6 శాతమే
- ఇలాగైతే వికసిత భారత్ గల్లంతే
- ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశంలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులకు విధించిన సుంకాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్, సీనియర్ ఆర్థికవేత్త దువ్వూరి సుబ్బారావు స్పందించారు. బుధవారం టారిఫ్‌లను ట్రంప్ 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా దువ్వూరి మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు ఆ తీవ్రత కనిపించకపోయినా.. మధ్య, దీర్ఘకాలానికిగాను భారత్‌పై ఈ ప్రభావం గట్టిగానే ఉండొచ్చన్నారు. దేశ జీడీపీలో ఎగుమతుల వాటా దాదాపు 22 శాతంగా ఉందన్న ఆయన.. ఇందులో 17 శాతం అమెరికాకే ఎగుమతి అవుతున్నట్టు గుర్తుచేశారు. కాబట్టి ఈ సుంకాలతో ఈ ఆర్థిక సంవత్సరం (202526) భారత జీడీపీ అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గిపోవచ్చన్నారు. గత ఆర్థిక సంవత్సరం (2024 25) దేశ జీడీపీ 6.5 శాతంగా నమోదైన దృష్ట్యా ఈసారి అది 6 శాతానికి పరిమితం కావచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ వృద్ధిరేటు కూడా తీసిపారేయదగినదేమీ కాదన్న ఆయన.. సుంకాల భారం ఇలాగే కొనసాగితే మాత్రం ఏటా అర శాతం చొప్పున దేశ జీడీపీ వృద్ధిరేటు క్షీణించే ప్రమాదం ఉందని హెచ్చరించడం గమనార్హం. ఇదే జరిగితే వికసిత భారత్ లేదా 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్న భారత కలలు కల్లలేనని దువ్వూరి వ్యాఖ్యానించారు.

అల్పాదాయ వర్గాలకు దెబ్బ : సుంకాల భారం పెరిగితే దేశీయ మెషినరీ, మెకానికల్ అప్లియెన్సెస్, రత్నాలుఆభరణాల వంటి కార్మిక ఆధారిత రంగాలు కుదేలవుతాయని దువ్వూరి సుబ్బారావు అన్నారు. దీంతో అల్పాదాయ వర్గాల జీవనోపాధి ప్రమాదంలో పడవచ్చని చెప్పారు. ఇది అన్ని రకాలుగా చాలాచాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో నిరుద్యోగం పెరిగితే అది ఇంకా ప్రమాదమేనని, ఈ సుంకాల పోరు ఎక్కడికెళ్తుందోనన్న ఆందోళనలు ఇప్పటికే ఆయా వ్యాపార, పారిశ్రామిక, ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. కాగా, 202425లో భారత్‌అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లు (సేవ రంగ ఎగుమతులు, దిగుమతులు మినహా)గా ఉన్నది. ఇందులో 86.5 బిలియన్ డాలర్లు అమెరికాకు భారత ఎగుమతులుంటే, 45.3 బిలియన్ డాలర్లు భారత్‌కు అమెరికా ఎగుమతులున్నాయి.

రష్యాతో సంబంధాలపై.. : రష్యా నుంచి భారత్ చౌకగా ముడి చమురును కొంటున్నదని, ట్రంప్ బెదిరింపులకు భయపడి దీనికి బదులుగా సౌదీ అరేబియా వంటి దేశాల నుంచి క్రూడాయిల్‌ను కొంటే ఎక్కువగా చెల్లించాల్సి వస్తుందని దువ్వూరి అన్నారు. అప్పుడు దేశంలో ద్రవ్యోల్బణం విజృంభించే వీలుందని, ఇది యావత్తు దేశ ఆర్థిక వ్యవస్థనే ప్రభావితం చేయగలదని తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాలకూ ఇది ఇబ్బందికరంగా మారగలదని హెచ్చరించారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు, సంబంధాలు ఎలా ఉన్నా.. ఇతర దేశాలతో ట్రేడ్, వ్యాపార లావాదేవీలను బలోపేతం చేసుకోవాలి. వీలైనన్ని దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఉత్తమం. కొత్త మార్కెట్లను, అక్కడున్న అవకాశాలను అన్వేషించాలి. తద్వారా ఎగుమతులను విస్తరించాలి. పర్యాటకులను ఆకట్టుకునేలా దేశంలో మౌలిక సదుపాయాలను పెంపొందించుకోవాలి. యూరోపియన్ దేశాలు (ఈయూ), తూర్పు ఆసియా దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలి. అలాగే ట్రాన్స్‌పసిఫిక్ భాగస్వామ్యం కోసం సమగ్ర, ప్రగతిదాయక ఒప్పందం (సీపీటీపీపీ)పై దృష్టి పెట్టాలి. సీపీటీపీపీలో చేరితే ఆస్ట్రేలియా, బ్రూనై, కెనడా, జపాన్, మలేషియా, మెక్సికో, న్యూజీలాండ్, పెరు, సింగపూర్, వియత్నాం తదితర 12 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినట్టే.

**- దువ్వూరి సుబ్బారావు, ఆర్బీఐ మాజీ గవర్నర్**

**చిన్న సంస్థలకు చావుదెబ్బ: ఏఈపీసీ**

అమెరికా మార్కెట్‌లోకి భారత్ నుంచి వచ్చే దుస్తులు, వస్త్రాలపై ట్రంప్ సర్కారు 50 శాతం సుంకాలు వేస్తే.. దేశంలోని చిన్న సంస్థలకు చావుదెబ్బేనని దుస్తుల ఎగుమతి, ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) చైర్మన్ సుధీర్ శేఖ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. సూక్ష్మ, మధ్యతరహా సంస్థలకు ట్రంప్ టారిఫ్‌లు మరణ శాసనంగా మారుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే బాధిత పరిశ్రమలకు ఆర్థిక చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని అప్పారెల్ ఇండస్ట్రీపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని, ఈ సుంకాల పోరులో వారంతా రోడ్డునపడే దుస్థితి నెలకొనేలా ఉందని ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత ఏడాది (2024) భారతీయ రెడీమేడ్ దుస్తుల ఎగుమతుల్లో అమెరికా వాటానే 33 శాతంగా ఉన్నట్టు గుర్తుచేశారు. గత ఆర్థిక సంవత్సరం (202425) అమెరికాకు భారత్ నుంచి ఈ రంగం ఎగుమతులు 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు చెప్పారు. 2020లో అమెరికా మార్కెట్‌లో భారత్ గార్మెంట్స్ వాటా 4.5 శాతంగా ఉంటే.. 2024లో 5.8 శాతానికి పెరిగినట్టు వివరించారు. ఈ విషయంలో భారత్ నాల్గో స్థానంలో ఉన్నట్టు చెప్పారు.

కంప్యూటర్ చిప్స్‌పై ట్రంప్ 100% టారిఫ్‌లు..! : అమెరికాకు వచ్చే కంప్యూటర్ చిప్స్, సెమీకండక్టర్ల దిగుమతులపై 100% సుంకాలు విధించే యోచనలో ఉన్నారు ట్రంప్. ఈ మేరకు టెక్నాలజీ దిగ్గజం యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో ట్రంప్ అన్నట్టు తెలుస్తున్నది. అమెరికాలోనే చిప్స్, సెమీకండక్టర్ల తయారీ చేపట్టాలని, అప్పుడు ఈ సుంకాల నుంచి తప్పించుకోవచ్చని ఇండస్ట్రీకి ట్రంప్ సర్కారు సూచిస్తున్నట్టు సమాచారం. మొత్తానికి ఇన్నాళ్లూ చైనా, తైవాన్ తదితర దేశాల్లో ఉత్పత్తి చేస్తూ వచ్చిన యాపిల్.. ట్రంప్ ఒత్తిళ్ల నడుమ అమెరికాలో తమ తయారీ కేంద్రాలను పెంచే దిశగా అడుగులేస్తున్నది.

ఎవరేమన్నారు..? : భారతీయ ఆటో కంపొనెంట్స్ ఇండస్ట్రీకి అమెరికా ప్రధాన మార్కెట్‌గా ఉన్నది. అయితే ట్రంప్ టారిఫ్‌లు సమీప కాలంలో ఆటో కంపొనెంట్స్ తయారీదారులకు పెను సవాళ్లుగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాబట్టి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అమెరికా మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల మార్కెట్లను అన్వేషించడం మంచిది.

**- శ్రద్ధా సూరి మార్వా, ఆటో కంపొనెంట్స్ తయారీదారుల సంఘం అధ్యక్షురాలు**

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ రత్నాలు, ఆభరణాల రంగం కుదేలవుతున్నది. ఇండస్ట్రీకి అమెరికానే అతిపెద్ద మార్కెట్. కనుక ఈ సుంకాల భారాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. పాలసీపరమైన సంస్కరణలను తెచ్చి పరిశ్రమను ఆదుకోవాలి. లేకపోతే ఈ రంగంపై ఆధారపడిన వేలాదిమంది రోడ్డునపడే ప్రమాదం ఉన్నది.

**- కిరిట్ భన్సాలీ, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారుల సంఘం చైర్మన్**

భారతీయ పశుసంపద, సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకోవాలి. బ్రిటన్ తదితర దేశాల్లో విస్తరించాలి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలకు అండగా నిలవాలి. ట్రంప్ టారిఫ్‌లతో ఈ రంగాలపై విపరీతమైన భారం పడుతున్నది మరి. సుంకాల పెంపు ఇలాగే ఉంటే దేశంలోని లక్షలాది గ్రామీణ, తీరప్రాంత ప్రజల జీవనోపాధికి తీవ్రమైన ఇబ్బందులే వస్తాయి.

**- దివ్య కుమార్ గులాటి, భారతీయ దాణా తయారీదారుల సంఘం చైర్మన్**

ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు రొయ్యలు, ఆర్గానిక్ కెమికల్స్, దుస్తులు, ఆభరణాలు తదితర 9 రంగాల ఎగుమతులపై 5070 శాతం ప్రభావాన్ని చూపవచ్చు. అదనపు టారిఫ్‌లతో అమెరికాలో భారతీయ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు పడుతాయి. వాటి గిరాకీ పడిపోతుం ది. అల్యూమినియం, కాపర్, ఆటో విడిభాగాల ఎగుమతులూ దెబ్బతింటాయి.

**- అజయ్ శ్రీవాత్సవ, గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు**

ప్రస్తుతానికైతే భారతీయ ఔషధ రంగ ఎగుమతులకు ట్రంప్ టారిఫ్‌ల నుంచి మినహాయింపున్నది. అమెరికాలోని ఔషధ వినియోగంలో భారతీయ జనరిక్ మందుల వాటానే 40 శాతానికిపైగా ఉంటుంది. కాబట్టి టారిఫ్‌లను పెంచితే ఆ భారం చివరకు అమెరికన్లపైనే పడుతుంది. దేశీయ తయారీదారులు చౌకగా వీటిని ఎగుమతి చేస్తున్నారు మరి.

## ట్రంప్ టారిఫ్స్‌లను అవకాశాలుగా మల్చుకోవచ్చు: ఆనంద్ మహీంద్రా

భారత్‌పై అదనపు సుంకాలు, జరిమానా విధిస్తూ యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారత ఆర్థిక వ్యవస్థ షాక్ కు గురైంది. అమెరికాకు ఎగుమతులు చేసే మన పారిశ్రామిక రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అయితే, ఈ పరిస్థితిని మన దేశానికి అనుకూలంగా మలచుకోవచ్చని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా అంటున్నారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదలు పెట్టిన టారిఫ్‌ల యుద్ధంతో ఫ్రాన్స్, జర్మనీ, కెనడా వంటి దేశాలు సొంత వ్యూహాలకు పదును పెట్టాయి. ఫలితంగా ప్రపంచవృద్ధికి కొత్త శక్తులుగా తయారవుతున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ పరిస్థితుల్ని అవకాశంగా మల్చుకోవాలి. 1991లో మన దేశంలో ఏర్పడిన విదేశీ మారక నిల్వల సంక్షోభంతో లిబరలైజేషన్‌కు నాంది పడిరది. ఇప్పుడు కూడా ఈ సుంకాల యుద్ధాన్ని తట్టుకునేందుకు రెండు బలమైన అడుగులు వేయాలి' అని ఆనంద్ అన్నారు. దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని వేగంగా మెరుగుపర్చాలని, పెట్టుబడులు పెట్టే వారికి



సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆనంద్ సూచించారు. ప్రపంచ పెట్టుబడులకు తిరుగులేని వేదికగా భారత్ మారాలని అన్నారు. తయారీ రంగంపై దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించాలని, తద్వారా పోటీతత్వాన్ని పెంచాలని ఆనంద్ మహీంద్రా సూచించారు. వీటితో పాటు ఎంఎస్ఎంఈలకు రుణాలు సమకూర్చాలని ఆయన అన్నారు. ఇక, విదేశీ మారక నిల్వలను పెంచుకునేందుకు పర్యాటక రంగాన్ని బాగా అభివృద్ధి చేయాలని ఆనంద్ అన్నారు. ఈ రంగంతో ఉపాధి కూడా పెరిగే అవకాశం ఉందని.. వీసా ప్రాసెసింగ్, టూరిజం కారిడార్ల వంటి వాటిని మెరుగుపర్చాలని ఆనంద్ చెప్పారు.

## వరుసగా ఐదో ఏడాదీ.. జీతం తీసుకోని ముకేశ్ అంబానీ..!

ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 2025 ఆర్థిక సంవత్సరంలోనూ జీతం తీసుకోలేదు. తాజాగా సంస్థ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడిరచింది. ఇలా ముకేశ్ అంబానీ జీతం తీసుకోకపోవడం వరుసగా ఇది ఐదో ఏడాది కావడం విశేషం. కరోనా, ఆర్థిక రంగం ఢీలా పడటంతో 202021 ఆర్థిక సంవత్సరం నుంచి ముకేశ్ అంబానీ జీతం తీసుకోకుండా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే అంతకుముందు మాత్రం 200809 నుంచి 201920 వరకు ఏటా రూ.15 కోట్లు తీసుకుంటూ వచ్చారు. కానీ కరోనా నేపథ్యంలో 202021 నుంచి



జీతాన్ని తీసుకోబోనని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి వరుసగా ఐదో ఏడాది కూడా జీతం తీసుకోలేదు. ఇక ముకేశ్ అంబానీ 103.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 18వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. మరోవైపు ముకేశ్ అంబానీ ముగ్గురు పిల్లలు ఇషా అంబానీ పిరమల్, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు 2023 అక్టోబర్‌లో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లుగా బోర్డులో చేరిన విషయం తెలిసిందే. వారు కూడా జీతాలు తీసుకోవడం లేదు. బోర్డు సమావేశాలకు హాజరైనప్పుడు ఫీజులు మాత్రం చెల్లిస్తారు. అలాగే సంస్థ లాభాలపై కమీషన్‌నూ తీసుకుంటారు. వారు 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కొక్కరు సిట్టింగ్ ఫీజుగా రూ.6 లక్షలు, కమీషన్‌గా రూ.2.25 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది 2024 ఆర్థిక సంవత్సరంలో వారు ఒక్కొక్కరు రూ.కోటి కమీషన్ పొందారు. ఇక ముకేశ్ అంబానీ బంధువులైన నిఖిల్, హితల్ మేస్వానీ 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కరు రూ.25 కోట్లు అందుకున్నారు. అందులో రూ.7.28 కోట్లు జీతం, ప్రోత్సాహకాలు కాగా, రూ.44 లక్షలు రిటైరల్ బెనిఫిట్స్, రూ.17.28 కోట్లు కమీషన్‌గా అందుకున్నారు. ఇక ఆగస్టు 2023లో బోర్డు నుంచి వైదొలిగిన నీతా అంబానీకి సంబంధించిన వివరాలు 2025 ఆర్థిక సంవత్సరంలో కనిపించలేదు. అంతకు ముందు ఏడాది నీతా సిట్టింగ్ ఫీజుగా రూ.2 లక్షలు, రూ.97 లక్షలు కమీషన్‌గా అందుకున్నారు. ఇక 202223కుగాను నీతా అంబానీ రూ.6 లక్షల ఫీజు, రూ.2 కోట్ల కమీషన్‌గా పొందారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in